
# పదిపైసలతో పదిలక్షలు

గుంటుకె సాంబిరెడ్డి



**"కష్టపడితే తప్పకుండా ఫలితం వుంటుంది గురూ. కష్టేఫలే అన్నారు" అన్నాడు సుబ్బారావు.**

"నిజమే గురూ. పిండి రుబ్బటం కష్టమేగాని, ఎంత కష్టపడి పిండి మెత్తగా రుబ్బితే గారెలు అంత బాగుంటాయి" అన్నాడు భీముడు అనబడే సుబ్రహ్మణ్యం.

"ఛీఛీ. నీకెప్పుడూ తిండిగోలే. నేను చెప్పేది డబ్బు సంపాదించటం గురించి. ఎంత కష్టపడితే అంత యెక్కువగా డబ్బు సంపాదించవచ్చును" అన్నాడు సుబ్బారావు.

"కష్టపడటం అంటే పెట్టుబడి ముఖ్యమోయ్. పెట్టుబడి లేనిదే ఎంత కష్టపడ్డా ఏమీ లాభం వుండదు. ఏ వ్యాపారంలోనైనా పెట్టుబడి ఎంత ఎక్కువ పెట్టగలిగితే అంత ఎక్కువ లాభాలొస్తాయి. కష్టపడినా, లేకున్నా" అన్నాడు వెంకట్రావు.

"అబ్బే అట్లా అంటే నే నొప్పుకోను పెట్టుబడి ఎంత ముఖ్యమో కష్టపడటమూ అంతే ముఖ్యం. మినప్పప్పు ఎంతవున్నా కష్టపడి రుబ్బందే గారెలు తయారుకావు గదా ...."

"భీముడూ! ని గారెల గొడవఆపుతావా, లేదా? తెలివితేటలుండి కష్టపడగలిగితే ఏ పెట్టుబడీ లేకుండానే లక్షలు సంపాదించవచ్చును. అట్లా సంపాదించిన వాళ్ళు చాలామంది వున్నారీ లోకంలో.."

"నువ్వు చెప్పేది అసాధ్యమోయి సుబ్బారావు. అట్లా సంపాదించిన వాళ్ళను కనీసం ఒక్కడిని చూపించవోయ్" అన్నాడు వెంకట్రావు.

"పైసా పెట్టుబడి లేకుండా చచ్చిన ఎలుకతో వ్యాపారం ప్రారంభించి లక్షలు సంపాదించిన వాడి గురించి బుద్ధ జాతక కథల్లో చదవలేదా నువ్వు?"

"నాకు అలాంటి కథలు చదివే అలవాటు లేదు" అన్నాడు వెంకట్రావు.

"బూతు కథలుతప్ప" అని పూర్తిచేశాడు సుబ్రహ్మణ్యం.

"భీముడూ! నేను సీరియస్‌గా మాట్లాడుతున్నాను జోకులెయ్యకు. పెట్టుబడి లేకుండా లక్షలు సంపాదించడం ఈ రోజుల్లో అసాధ్యం" అన్నాడు వెంకట్రావు

అప్పుడే లోపలకువస్తూ ఆ చివరి మాటలు మాత్రం విన్నాడు రామారావు.

"పెట్టుబడి లేకుండా లక్షలు సంపాదించటం ఈరోజుల్లోనే సాధ్యమోయి. కేవలం పది పైసల పెట్టుబడితో రెండేళ్ళలో పది లక్షలు సంపాదించిన మనిషి నాకు తెలుసు" అన్నాడు.

"నే నన్నమ్మను" అన్నాడు వెంకట్రావు.

"నమ్మూ, నమ్మకపో.... ని యిష్టం" అన్నాడు రామారావు.

"ఒక చిన్న ప్రపోజల్ గురువుగార్లూ. అందరం ముందు తలో ప్లేటు గారెలు పుచ్చుకుందాం. పది పైసలతో రెండేళ్ళలో పది లక్షలు సంపాదించినతని గురించి రామారావు చెబుతాడు. అది సాధ్యమేనని అందరూ ఒప్పుకుంటే గారెల బిల్లు వెంకట్రావు చెల్లిస్తాడు. అసాధ్యమంటే సుబ్బారావు చెల్లిస్తాడు ....సరేనా ....ఇంక ప్రారంభించు రామారావ్" అన్నాడు.

సుబ్రహ్మణ్యం. స
గురికీ నాలుగు ప్లేట్లు
ఆర్డరిచ్చాడు.

రామారావు ఒక :
యిలా ప్రారంభించాడు


"ఇంట్లోంచి పారిపో
వీరడు హైదరాబాదులో
జేబులో కేవలం ఒక పది
మాత్రమే వుంది. పదిపై
నింపుకునే దెలాగో వాడికి అ
కూలిపనికోసం రోజంతా తిరి
వాడికెక్కడా కూలికూడా దొరక

సాయంత్రం అయింది.

చీకటిపడింది.

వాడికి కడుపులో ఆకలి, మనసులో ఎవరిమీదనో తెలియని కసీ పెరిగిపోయాయి. లోకం మొత్తాన్నే తగలబెట్టాలన్నంత ఉద్రేకం వచ్చింది వాడికి.

అప్పుడే ఆ దారినే ఓ కుర్రాడు సంచి నిండా చాకులు పెట్టుకుని "చాకులు,




అని అరుచుకుంటూ వెళ

...డు వాడినాపి జేబులోంచి పది ...సలుతీసి వాడికిచ్చి "ఒక చాకివ్వు" అన్నాడు. వాడు వీరణ్ని యెగాదిగా చూసి అన్నిట్లోకి చిన్న చాకొకటి తీసి వీరడి చేతిలోపెట్టి వెళ్ళిపోయాడు.

ఏదో తెలియని ఉద్రేకం వీరడిని ఆవహించిరది. వాడాచాకు తీసుకుని ఒక చీకటి సందులోకెళ్ళి నిలబడ్డాడు.

అప్పుడే ఒక బక్కపలచటి వ్యక్తి చేతిలో ఒక బ్రీఫ్‌కేసు పట్టుకుని అటుగా వస్తున్నాడు. మిగిలిన సందంతా నిర్మానుష్యంగా వుంది ఆతణ్ని దగ్గరకు రానిచ్చి వీరడా చాకు బయటకుతీసి "ఒరేయ్! ఆ పెట్టెఇలాగిచ్చి వెనక్కు తిరిగిచూడకుండా పరుగెత్తు" అన్నాడు. ఆ వ్యక్తి గడగడ వణుకుతూ బ్రీఫ్‌కేసు అక్కడే పారేసి పారిపోయాడు. వీరడు బ్రీఫ్‌కేసు తెరిచి చూశాడు. అందులో ఒక జత బట్టలు. సుమారుగా రెండువేల రూపాయలు. ఏవో కొన్ని కాగితాలు వున్నాయి.

వీరడు వెంటనే ఒక హోటలుకు వెళ్ళి వీరన్న పేరుతో ఒక గది తీసుకుని స్నానం భోజనం వగైరాలు ముగించుకుని తీరిగ్గా కూర్చుని ఆలోచించుకున్నాడు.

వెధవది పది పైసల చాకుతో అదృష్టం బాగుండి రెండువేల రూపాయలు సంపాదించాడు తాను. కాని ఎంతైనా చాకు చాకే. అన్ని సమయాల్లోనూ పనికిరాదు. అందుచేత ఇందులో ఒక పది వందల రూపాయలు పెట్టి మంచి పిస్తోలు కొంటే?

వెంటనే తన ఆలోచన అమల్లో పెట్టాడు వీరడు, సారీ. వాడిప్పుడు వీరడు కాదు వీరన్న.

చాకు సాయంతోనూ, పిస్తోలు సాయంతోనూ కష్టపడి లక్షాధికారై పోయాడు వీరన్న. ఇప్పుడు తనపేరు వీరకుమార్‌గా మార్చుకున్నాడు. ఒక మంచి "పోష్ లొకాలిటీ"లో ఇల్లు కొన్నాడు. ఫోను పెట్టించాడు.

ఇప్పుడు వాడు స్వయంగా చాకుగాని, పిస్తోలుగాని పట్టవలసిన అవసరం లేదు. వాడికి బోలెడంత అనుచరవర్గం వుంది. వాడి డైరెక్షన్స్ ప్రకారం కావలసిన పనులన్నీ వాళ్ళేచేస్తారు. ఎన్నో వ్యాపారాల్లో వాడికి వాటాలున్నాయి. నెలనెలా వాడికి వచ్చే మామూళ్ళు- కాదు కాదు, వాటాలపై లాభాలు లక్షలమీద వున్నాయి. ఈ రకంగా వాడు రెండేళ్ళలోపునే పది లక్షలపైగానే సంపాదించాడు."

"ఆగాగు ...." అంటూ అరిచాడు వెంకట్రావు.

"పూర్తిగా చెప్పనీ! మధ్యలో నన్నాపకు."

రెండేళ్ళ తర్వాత ఈ జీవితం మొహం మొత్తింది వీరకుమార్‌కు.

వెంటనే తనపేరు వీరకుమార్‌రాయ్‌గా మార్చుకున్నాడు సింపుల్‌గా వి. కె. రాయ్ అన్నమాట. తనదగ్గరున్న డబ్బుతో ఒక పెద్ద ఇండస్ట్రీ స్థాపించాడు. కొన్ని కంపెనీలలో షేర్లుకొన్నాడు. నగరంలోని అన్ని పెద్దక్లబ్బులలోను మెంబరయాడు.

ఇప్పుడు వి. కె. రాయ్‌గారు దేశంలోని గొప్ప ఇండస్ట్రియలిస్టుల్లో ఒకరు. కోట్లాది రూపాయల ఆస్తిపాస్తులున్నాయి. ఎందరో మంత్రులతో, ఆఫీసర్లతో సత్సంబంధాలున్నాయి.

ఇంతకీ చెప్పొచ్చేదేమంటే యిదంతా ఆయన కేవలం పదిపైసల పెట్టుబడితోనే సాధించగలిగాడు. ఇప్పుడు చెప్పు వెంకట్రావూ నీ సందేహమేమిటి?" అని ముగించాడు రామారావు.

"ముందు గారెల బిల్లు చెల్లించెయ్యి వెంకట్రావు. ఇది సాధ్యమేనని మేమంతా ఒప్పుకుంటున్నాం" అన్నాడు సుబ్రహ్మణ్యం.

వెంకట్రావు బుర్ర గోక్కున్నాడు.

"నేనొక విషయం చెప్పటం మర్చిపోయాను. ఈ డబ్బు సంపాదించటం అనేది చట్టానికి లోబడి, న్యాయంగా సంపాదించాలి. చాకులూ, పిస్తోళ్ళు పట్టుకుని దార్లుకొట్టి సంపాదిస్తే నేనొప్పుకోను."

"అదంతా నాకు తెలియదు. పది పైసల పెట్టుబడితో పది లక్షలు సంపాదించటం చట్టానికి లోబడి, న్యాయంగా సంపాదించి వుండాలనే కండిషను నీవిప్పుడు చెబుతున్నావు. మొదటగా చెప్పలేదు. నీ మతిమరుపుకు నన్నేం చెయ్యమంటావు. నీవు మొదటే ఆ కండిషన్లు చెప్పివుంటే నేను వి. కె. రాయ్ కథ కాకుండా వి. కె. ఎ. థాని కథ చెప్పివుండేవాడిని. నీకు కావలసినట్లుగా వి. కె. ఎ. థాని అసలు పెట్టుబడి లేకుండా రెండేళ్ళలో, చట్టానికి లోబడి, న్యాయంగా పదిలక్షలు సంపాదించాడు" అన్నాడు రామారావు.

"పోనీ అందరికీ మరోవరస గారెలు ఆర్డరిస్తాను. ఆ కథకూడా చెప్పు రామారావు. ఈ గారెల బిల్లుకూడా వెంకట్రావు చెల్లిస్తాడు" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"నా కక్కర్లేదు. నే నివ్వను. ఈ మొదటి గారెల బిల్లే అన్యాయంగా నాతో కట్టిస్తున్నారు" అన్నాడు ఏడుపు మొహంతో వెంకట్రావు.

"అయితే మేము ఇప్పుడీ గారెలు సంపాదించటం చట్టబద్ధమూ, న్యాయసమ్మతమూ కాదంటావ్?" అన్నాడు సుబ్బారావు.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై,
దాంపత్యసౌఖ్యం పొందలేనివారికి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోస్టుద్వారా వరి బీజం(బుడ్డ)
ఇస్నోఫీలియా, ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
3/1 బ్రాడీపేట, గుంటూరు.A.P.